తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
09 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :

# కోటగుళ్లకు ప్రత్యేక స్థానం

## సాస్కి స్కీమ్‌తో కోట గుళ్ళు, గణపసముద్రం సరస్సు అభివృద్ధి

- రామప్ప, కోట గుళ్ళు, గణపసముద్రం, ఇంచర్ల అభివృద్ధి కి రూ.73,74 కోట్ల నిధుల కేటాయింపు
- నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల
- అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేసిన కేంద్ర పర్యాటక శాఖ
- టూరిజం హబ్ ఏర్పాటుకు కసరత్తు ప్రారంభం

గణపురం, డిసెంబర్ 8 ( జనం సాక్షి): 800 ఏళ్లకు పైగా చరిత కలిగిన కాకతీయుల కళా వైభవానికి ఎట్టకేలకు మోక్షం లభించనుంది. కాకతీయుల వారసత్వ సంపదైన కోటగుళ్లకు కొత్త రూపు సంతరించుకొనుంది. కాకతీయులు నిర్మించిన రామప్ప ఖ్యాతి ఖండాంతరాలు దాటి ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించగా ఇప్పుడు రామప్ప సరసన కోటగుళ్ళ కు ప్రత్యేక స్థానం దక్కింది. రామప్ప దేవాలయ అభివృద్ధి తో పాటు శిథిలమవుతున్న కోటగుళ్ల అభివృద్ధి కి సాస్కి స్కీమ్ ద్వారా చరిత్రలో మొదటిసారి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. యూనిస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి కేవలం 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాకతీయుల కళాక్షేత్రం గణపేశ్వరాలయం కోటగుళ్ళకు త్వరలో మహర్దశ పట్టనుంది.

వార్త మెయిన్ 5లో..





### చపాట మిర్చికి జియోగ్రఫీకల్ ఇండెక్స్ ట్యాగ్
## లభించడం హర్షణీయం

- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 8 (జనం సాక్షి) : తిమ్మంపేట చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ సంఘం పాలకవర్గం డైరెక్టర్ లను అభినందించి శాలువతో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆదివారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ కు కేంద్ర ప్రభుత్వం జియో టాకింగ్ కేటాయించడం పట్ల పాలకవర్గ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అధిక దిగుబడులు సాధిస్తున్న మిర్చి పంటకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడం కోసం చేసిన ఏర్పాట్లు భాగంగా చపాట మిరపకు జిఐ ట్యాగింగ్ కోసం దుగ్గొండి మండలం తిమ్మంపేట 2019 లో ఏర్పాటు చేసిన మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు రెండేళ్ల క్రితం దరఖాస్తు చేయగా ఇండియన్ పేటెంట్ ఆఫీస్ వారు తాజాగా ఆమోదించడం జరిగింది. నర్సంపేట నియోజకవర్గం లోని నర్సంపేట రూరల్ మండలం, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో చపాటారకం మిర్చిని ప్రత్యేక పంటగా పండిస్తున్నారు. మన ప్రాంతంలో పండించిన చపాట రకం మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణికం కలిగినదిగా , అధిక ధర లభిస్తూ ఉంటుంది. గతంలో మిర్చి పంటకు నల్లి పురుగు మరియు ఇతర వ్యాధులు వచ్చినప్పుడు ముంబాయి మరియు బెంగళూరు మిగతా 2లో..



# నియోజకవర్గాన్ని అభివృద్ధే నా లక్ష్యం

- నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకోలేనిది
- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి
- స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వార్త 2లో..

# స్టూడెంట్స్ అన్ని రంగాల్లో ముందుండాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** స్టూడెంట్స్ అన్ని రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినికేతన్ స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన - 2024 అదివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా మనం నేర్చుకునే విద్యా అలవాట్లు కూడా మారాయని, ఇది మంచి పరిణామమని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యలో సైతం చాలా మార్పులు రావడం మంచి విషయమన్నారు. విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని దాని సాధనకు కృషి చేయాలని, విద్యార్థుల ఆసక్తిని గమనించి ఉపాధ్యాయులు వారిని ఆ దిశగా ప్రోత్సహించాలన్నారు. నేటి ఆధునిక కాలంలో చదువుల భారంతో విద్యార్థులు మానసిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటి నుంచి విద్యార్థులు బయటకి వచ్చేలా టీచర్లు ప్రత్యేకంగా పర్సనాలిటీ, కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందిన పలు పాఠశాలల విద్యార్థులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.






### నూతన భవన నిర్మాణ పనులకు భూమిపూజ..

భూపాలపల్లి పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ప్రజాపిత బ్రహ్మకుమారీస్ నూతన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతులమీదుగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మిగతా 2లో..

# చపాట మిర్చికి జియోగ్రఫీకల్ ఇండెక్స్ ట్యాగ్ లభించడం హర్షణీయం

నుంచి సైంటిస్ట్ ల పిలిపించి నేషనల్ ల్యాబ్స్ ద్వారా పరీక్షలు చేపించడం జరిగిందన్నారు. 2019 నుండి నర్సంపేట ప్రాంతంలో లను ఏర్పాటు చేసి మిర్చి రైతులు యూనిట్ గా అనేక పరిశోధన సంస్థలను సంప్రదించి నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న ఈ చపాట రకం మిర్చి కి గుర్తింపు లభించడం కోసం ప్రయత్నించారు. తాజాగా జి ఐ ట్యాగ్ తో ఈ రకం మిర్చి ప్రత్యేక గుర్తింపు సాధించినట్లు అయ్యింది . తెలంగాణ నుంచి జిఐ ట్యాంక్ సాధించిన 18 ఉత్పత్తిగా చపాట వరంగల్ నర్సంపేట మిర్చి నిలవడం ఈ ప్రాంత మిర్చి రైతుల అదృష్టంగా భావించాలన్నారు.2019 సంవత్సరంలో ఆలోచించినటువంటి ఆలోచనల ఫలితం అప్పటి ఆలోచనలు ఇప్పుడు ఫలితాలు వచ్చాయన్నారు.

అప్పటి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులను, ఇతర బ్యాంకు అధికారుల యొక్క అనుభవాలను పరిశీలించిన తర్వాత సమీక్షించి ఆనాడు నర్సంపేట నియోజకవర్గ%శీ% లో రాష్ట్రంలోనే అత్యధికంగా 89 సంఘాలను లను ఏర్పాటు చేశామని తెలిపారు.పార్టీలకు అతీతంగా 24 సంఘాలకి ప్యాడి కొనుగోలు కేంద్రాలు ప్రత్యేక జీవో ద్వారా అనుమతులు తీసుకురావడం అన్నదాతల అదృష్టం అన్నారు.మిర్చి ,టర్మరిక్ , వెజిటేబుల్,

ప్యాడి తో పాటు ఇతర పంటల సంబంధించి ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.దళిత రైతుల సంబందించిన,గిరిజన రైతులకు సంబంధించిన సంఘాలను భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆనాడు అన్నీ పరిశీలించి రైతులను ఈ ఎఫ్ పి ఓ సంగాల కిందికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గం లో 32,000 మంది రైతులను 89 సంఘాల ద్వారా ఏకం చేసామన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు సుఖినే రాజేశ్వర్ రావు, నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, నరహరి రాజ్ కుమార్ రెడ్డి, గొర్రె జనార్దన్ రెడ్డి, బోదే కరుణాకర్ ఈదుల అశోక్ ఎలకంటి రాజేందర్,డైరెక్టర్, తిమ్మంపేట మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్లు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థులచే వజ్రోత్సవాలు



ఏటూరునాగారం, డిసెంబర్ 08(జనంసాక్షి) : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1968 నుంచి 2023 వరకు పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులచే వజ్రోత్సవాలు నిర్వహించేందుకు ఆదివారం పూర్వ విద్యార్థులు ప్రత్యేక సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేడుకలకు జడ్పీహెస్ఎస్ ఈఎన్ఆర్ వజ్రోత్సవ వేడుకలుగా నామకరణం చేశారు. పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన వారందరితో పాటు ఉపాధ్యాయులను కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు. వేడుకలు ఎలా నిర్వహించాలని విషయంపై పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం 30 మందితో కూడిన అడ హక్ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన చేపట్టాల్సిన కార్యక్రమాలు వేడుకలు విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. సమావేశంలో సుమారు 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అభివృద్ధే నా లక్ష్యం

- **నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకోలేనిది**
- **ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి**
- **స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘన్పూర్, డిసెంబర్ 08 , ( జనం సాక్షి ) : నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని, నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలలో భాగంగా మడికొండలోని సత్య సాయి కాన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురా లు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను ఎల్లప్పుడూ ఆశీర్వదించి అక్కున చేర్చుకుంటు న్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంత చెసిన, ఎం చేసిన తక్కువేనని తెలిపారు. ఈ గడిచిన సంవత్సర కాలంగా నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, అందులో భాగం గానే నియోజకవర్గ అభివృద్ధికి 750కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. ఈ ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ విద్యార్థులకు కార్పొ రేట్ స్థాయి విద్యను అందించేందుకు 200కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణంకు,నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు 45కోట్లతో 100పడకల అస్పత్రి నిర్మాణానికి,నియోజకవర్గ కేంద్రం రెవిన్యూ డివిజన్ గా అప్ గ్రేడ్ అయినప్పటికీ చాలా కార్యాలయాలకు స్వంతభవనాలు లేవని అందుకోసం 26 కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజినల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణంకు, రెండు పంటలకు సాగు నీరు అందించడా నికి 148కోట్లతో ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ సిసి లైనింగ్ నిర్మాణంకు నియోజకవర్గ కేంద్రంలో 30కోట్లతో డిగ్రీ కళాశాల నిర్మాణంకు,ప్రభుత్వం నిధులు కేటాయించిందని అన్నారు. నియోజకవర్గానికి 5 వేల ఇందిరమ్మ ఇల్లు హామీ ఇచ్చారని ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 250కోట్లతో 5 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరలోనే చేపట్టడం జరుగుతుందన్నారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం సహాయ నిధి, ఎల్ వో సి ల ద్వారా లబ్ధిదారులకు20కోట్ల ఆర్థిక సహాయం అందజేశామని, నియోజకవర్గంలో 10కోట్ల రూపాయలతో కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనాలు, సిసి రోడ్ల నిర్మాణం,15కోట్లతో ఘనపూర్ నుండి తాటికొండ మీదుగా మల్లన్నగండి వరకు పీఆర్ రోడ్డు నిర్మాణం పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంత అభివృద్ధి చేస్తున్నా అధికారం కోల్పోయమని బీఆర్ఎస్ పార్టీ, అధికారంలోకి రావాలని బీజేపీ పార్టీలు అసత్యాలు, తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఒక్క కల్వకుంట్ల కుటుంబం లోనే కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావు, సంతోష్ రావు లకు రాజకీయ పదవులు వచ్చాయని, రాజకీయంగా పదవులువస్తే పరవాలేదు కానీ ఆ పదవులను అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా ప్రజా ధనాన్ని దోచుకున్నా రని అన్నారు. 2014కు ముందు మీ ఆస్తులు ఎంత ఇప్పుడు మీ ఆస్తులుఎంత అనేది బయటెట్టే దమ్ముందా అని సవాల్ విసిరారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పట్టుదలతో వరంగల్ ఎమ్మెల్యేలు అందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని,కాంగ్రెస్ పాలనలో వరంగల్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతుందని, రెండేళ్లలో వరంగల్ కు ఎయిర్పోర్ట్,దేవునూర్ గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ, దేవాలయ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు,యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈసమావేశంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, జనగామ జిల్లా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివ,నాయకులు బెలిదే వెంకన్న, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, పోగుల సారంగపాణి,లింగాల జగదీష్ చంద్రరెడ్డి, బూర్ల శంకర్, కీసర దిలీప్ రెడ్డి, లింగాజీ, తోట సత్యం, నాగరబోయిన శ్రీరాములు, యాదగిరి, రజాక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మీసేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 8(జనంసాక్షి) : ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివిధ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులను ఎంపిక కావడానికి మీసేవా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. ఆదివారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా 8వ రోజు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో ఆదివారం వరంగల్ మీ సేవా ఆధ్వర్యంలో పోచమ్మ మైదానం నుండి ఎంజిఎం వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేటుకు చెందిన వందలాది మందికి మీసేవా కేంద్రాల ద్వారా రెవెన్యూ శాఖ 250కు పైగా అందిస్తున్న సేవలను ప్రజలు, రైతులు, విద్యార్థులు వినియోగించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజ్ కుమార్, మీసేవా, ఈ సేవా ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్టూడెంట్స్ అన్ని రంగాల్లో ముందుండాలి

ప్రస్తుత ఆధునిక మానవ జీవితంలో ఆధ్యాత్మికత, శాంతి తప్పనిసరి అని అన్నారు. అందుకు సమాజాన్ని శాంతి మార్గంలో నడిపించేందుకు బ్రహ్మకుమారీస్ చేస్తున్న పనులు గర్వకారణం అని అన్నారు. మౌంట్ అబూ(రాజస్థాన్ రాష్ట్రం) తరువాత మన హైదరాబాద్ లో బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ ఉండటం గొప్ప విషయం అన్నారు. బ్రహ్మకుమారీస్ భవన నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## స్విమ్మింగ్ పూల్ విజేతలకు బహుమతులు అందజేత..

స్విమ్మింగ్ పూల్ పోటీల విజేతలకు ఆదివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతులమీదుగా బహుమతులు అందజేశారు. భూపాలపల్లి పట్టణంలోని సింగరేణి స్విమ్మింగ్ పూల్ లో జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ రాష్ట్ర అంతర్ జిల్లా శీతాకాల స్విమ్మింగ్ చాంపియన్ షిప్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. గెలిచిన వారికి ఆనందం, ఓడిన వారికి అనుభవం దక్కుతుందన్నారు. అదేవిధంగా ఈ అనుభవం రేపటి గెలుపునకు పునాది అవుతుందన్నారు. అనంతరం ఈ స్విమ్మింగ్ పోటీలల్లో విజేతలుగా నిలిచిన వారికి ఎమ్మెల్యే పథకాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర, జిల్లా నాయకులు గాజర్ల అశోక్, బుర్ర కొంరయ్య, ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, అప్పం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా బలోపేతం కావాలి

- **పులి దేవేందర్ ముదిరాజ్...**
- **మెపా దుగ్గొండి మండల కమిటీ ఎన్నిక...**



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 8 (జనంసాక్షి): ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెంది సమాజంలో ఉన్నత స్థితి చేరుకోవడానికి ముదిరాజ్ బంధువులు కలిసికట్టుగా పనిచేయాలని మేపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా దుగ్గొండి లోని గిర్నిభావి కేంద్రంలోని మెపా తెలంగాణ ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ) కార్యవర్గ సమావేశం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎలబోయిన రాజు ముదిరాజ్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి మెపా వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా దుగ్గొండి మండలానికి ఎన్నికైన కమిటీ సభ్యులకి నియామక పత్రాలు అందజేశారు. అధ్యక్షులు గా ఓరుగంటి తిరుపతి, ప్రధాన కార్యదర్శి చెట్టబోయిన రాజేందర్, ఉపాధ్యక్షులు గా గంగరబోయిన నిరంజన్,ఓరుగంటి అశోక్ సంయుక్త కార్యదర్శి, మేక నవీన్,పొన్నం రాజు,కోశాధికారి గా దండు కరుణాకర్ ,కార్యవర్గ సభ్యులుగా మెదరి నవీన్, దండు అఖిల్, బొల్ల రమేష్ , మోతే కొమురయ్య,బొనగిరి రాజు ముదిరాజ్ లను కుమార్ ముదిరాజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం రిజర్వేషన్ సాధన కోసం కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ మాట్లాడుతూ దుగ్గొండి మండలంలో అన్ని గ్రామ కమిటీలను వేయాలని, రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని సూచించారు. అనంతరం ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎన్నికైన అధ్యక్షులు ఓరుగంటి తిరుపతి, జెట్టబోయిన రాజేందర్ ముదిరాజ్ లతో పాటు కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. మా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్,రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి,సింగారపు రామకృష్ణ, చిరుత వెంకటేశ్వర్లు, ఎలబోయిన రాజు ముదిమాట్లాడుతున్న వాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ , రాష్ట్ర ఉపాధ్యక్షు చిరుత వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎలబోయిన రాజు లతో పాటు మేక రాజు, ఓరుగంటి రమేష్, వంశీ, రాస మల్ల సుధాకర్, ప్రకాష్, గంగరబోయిన నిరంజన్, దండు అఖిల్, మేక నవీన్, రమేష్, దండు శ్రీనువాస్, కర్ణాకర్, భువనగిరి రాజు, పోన్నం రాజు, ఓరుగంటి కుమారస్వామి, ఓరుగంటి తిరుపతి, మోతే కొమరయ్య లతో పాటు ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు

### మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన

## లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్

**నెరడిగొండ,డిసెంబర్8(జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన మండల మాజీ జెడ్పిటిసి జహీర్ ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకునట్లు, ఇట్టి విషయం తెలుసుకొని ఆదివారం రోజున బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం ఇచ్చి తొందరగా కోలుకోవాలని కోరారు. పరామర్శించిన వారిలో గిరిజన లంబాడిల ఐక్య



వేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ తోపాటు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి కరణ్ సింగ్ సోలంకి రామ్ నాయక్ లు ఉన్నారు.

## విజ్ఞాన విహార యాత్రలో దబ్బగుంటపల్లి విద్యార్థులు



**బచ్చన్నపేట, డిసెంబర్ 8 (జనంసాక్షి):**విజ్ఞాన, విహారయాత్రలో భాగంగా బచ్చన్నపేట మండలంలోని దబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఆదిరెడ్డి మెమోరియల్ అకాడమీ చైర్మన్ కల్నల్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి సహకారంతో ఆదివారం రామప్ప, లక్నవరం, వేయి స్తంభాల గుడి, భద్రకాళి దేవాలయం సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమీర్, గొట్టే కనకయ్య, శ్రీవిద్య ,దీక్షిత మమత మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## షాద్నగర్ ఎమ్మెల్యే పై మామునూరు పిఎస్‌లో ఫిర్యాదు

**వరంగల్ ఈస్ట్, డిసెంబర్ 08 (జనంసాక్షి) :** రెండు రోజుల క్రితం మీడియా సమావేశంలో జరిగినటువంటి సన్నివేశం అసభ్య పదజాలాలతో దూషించిన షాద్నగర్ ఎమ్మెల్యే పై మామ్నూర్ పోలీస్ సిఐకి పిటిషన్ ఇచ్చిన వినాయక కాలనీ అధ్యక్షులు సుభాష్ రావు. .షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్




వెలమ సామాజిక వర్గాన్ని అసభ్య పదజాలాలతో వెలమ కులస్తులను టార్గెట్ చేస్తూ మీ అంతు చూస్తానని బెదిరిస్తూ ఖబర్దార్ అని వార్నింగ్ ఇచ్చుకుంటూ బెదిరింపులకు పాల్పడ్డ ఎమ్మెల్యే. మీ మీద భౌతిక దాడులను కూడా చేస్తానని హెచ్చరించారు. ఈ సందర్భంగా వినాయక కాలనీ అధ్యక్షులు. పోలుసాని సుభాష్ రావు . మాట్లాడుతూ ఒక అధికార పార్టీ సంబంధించిన ఎమ్మెల్యే అయి ఉండి ఇంత దారుణంగా మాట్లాడడం చాలా సిగ్గుచేటు అని ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ఇలా మాట్లాడడం చాలా దారుణం అని అన్నారు . ఈ కార్యక్రమంలో. ప్రహ్లాద రావు. మురళీధర్ రావు. రాజేశ్వరరావు. శ్రీధర్ రావు. ప్రసాదరావు. రవి. కిషోర్‌రావ్ తదితరులు పాల్గొన్నారు

## మార్నింగ్ వాక్‌లో ప్రజల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే



**పరకాల, డిసెంబర్ 8 (జనంసాక్షి):**ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదివారం రోజున పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి రాజధాని టీ స్టాల్, సిఎస్ఐ స్కూల్, కూరగాయల మార్కెట్,భూపాల పల్లి రోడ్డు వరకు మార్నింగ్ వాక్‌లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. కూరగాయల మార్కెట్, వీధి వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలనీ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకాలనీల్లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు.కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానికులను నుండి అడిగి తెలుసుకున్నారు.కాలనీల్లో ప్రధానంగా నీటి, డ్రైనేజీ, రోడ్డు, తదితర పనులను,సమస్యలను గుర్తించడం జరిగిందని,ఈ సమస్యలన్నింటినీ త్వరలో పరిష్కరిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందన్నారు.

# 19600 మంది ఉద్యోగులకు భద్రత కల్పించాలి

◆ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్

**భూపాలపల్లి, డిసెంబర్ 8 (జనంసాక్షి):**19600 మంది ఉద్యోగులకు భద్రత కల్పించాలి, సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ వారు తలపెట్టిన సమ్మెకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు విద్యాశాఖ సమగ్ర శిక్ష విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు ఉపాధ్యాయులు ఉద్యోగులు ఈనెల 10 నుండి తలపెట్టిన నిరవధిక సమ్మెకు ఏఐటియుసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా సమితి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్ ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాలుగా విద్యా శాఖలో పనిచేస్తూ ఉన్న ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే క్రమబద్ధీకరిస్తానని.. హామీ ఇచ్చి సంవత్సర కాలమైన తర్వాత కూడా ఆ వుసే ఎత్తడం లేదు అన్నారు.2023 వరంగల్లో చేపట్టిన రాష్ట్రవ్యాప్త ఆందోళన సందర్భంలో. ఇచ్చిన హామీని గుర్తు తెచ్చుకొని వెంటనే వారిని క్రమబద్ధీకరించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 19600 మంది ఉద్యోగులకు భద్రత కల్పించాలని, అందరికీ జీవిత ఆరోగ్య భీమా సదుపాయాలు కల్పించాలన్నారు . ఉద్యోగ విరమణ చేసేవారికి 20 లక్షల రూపాయల ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కోరిమి సుగుణ, వేముల శ్రీకాంత్ పాల్గొన్నారు.




# ఈనెల 16న రంగశాయిపేటలో పడిపూజ మహా అన్నదానం

◆ 14న నగర సంకీర్తన కార్యక్రమం ◆ నగర సంకీర్తన కరపత్రాల ఆవిష్కరణ

**వరంగల్ ఈస్ట్ ,డిసెంబర్ 08 (జనంసాక్షి) :** రంగశాయిపేట అయ్యప్ప సేవా పరపతి సంఘం అధ్యక్షుడు 23వ మాలధారణ కొల్లూరి యోగానంద్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు గ్రామ పడిపూజ, నగర సంకీర్తనకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట మహంకాళి దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొల్లూరి యోగానంద్ గురుస్వామి మాట్లాడుతూ రంగశాయిపేట అయ్యప్ప సేవా పరపతి సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న (సోమవారం) రంగశాయిపేటలోని శ్రీ బీరన్న దేవాలయ ప్రాంగణంలో గ్రామ 16వ పడిపూజ, మహా అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పడిపూజ వేద బ్రాహ్మణోత్తములైన వెలిదే నరసింహమూర్తి, వెలిదె భార్గవ శర్మ, వెలిదే ప్రభాకర శాస్త్రి, వెలిదె ప్రదీప్ శాస్త్రి, రాపాక గోపి శర్మ ల మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పడిపూజలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి పదునెట్టాంబడి పూజను కనులారా వీక్షించి అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలని విజ్ఞప్తి చేశారు.-ఈ నెల 14న నగర సంకీర్తన నగరంలోని రంగశాయిపేటలో ఈనెల 14న (శనివారం) సాయంత్రం 6:15 నిమిషాలకు మహంకాళి దేవాలయం నుండి



స్వామివారిని పురవీధులలో ఊరేగించబడునని తెలిపారు. ఈ నగర సంకీర్తనలో అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మంగళహారతులతో కట్న కానుకలు సమర్పించి అయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. అనంతరం అయ్యప్ప స్వాములకు రిషీనంద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనతా పరపతి సంఘం నందు అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు కత్తి ఎల్లాగౌడ్, బజ్జూరి వీరేశం, అనుమాండ్ల రమేష్, గంద్రత్ కుమార్, పాల రంజిత్, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, కుంట శ్రీధర్, అదుప వేణు, కంచ మల్లయ్య, శెంకేశి శ్రీనివాసమూర్తి, బజ్జూరి ప్రభాకర్, సుధాకర్, దయాకర్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమిస్తాం

◆ 12న ఇందిరాపార్క్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయండి

◆ జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్

**పర్వతగిరి డిసెంబర్ 08(జనంసాక్షి):**హక్కుల సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని, హక్కుల సాధనకై డిసెంబర్ 12న ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే ధర్నాకు గొల్లకురుమలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ గొల్ల కురుమలకు పిలుపునిచ్చారు.ఆదివారం రోజున వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను సంఘ నాయకులతో కలిసి వారు ఆవిష్కరించారు, అనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గొల్లకురుమల అకౌంట్లోకి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేసామని హామీ ఇచ్చి మొఖం చాటేసిందని ఎద్దేవా చేశారు, ఎన్నికల సందర్భంలో గొల్లకురుమల ఓట్లను ఉపయోగించుకోవడం కోసమేనా మీ హామీ అని మండిపడ్డారు, రాష్ట్రంలో, జిల్లాలో గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేస్తదనే ఆశతో డిడిలు కట్టి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీడీలు కట్టిన వారికి గొర్రెల పంపిణీలో భాగంగా లబ్ధిదారుల అకౌంట్లోకి నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే డీడీలను వాపస్ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వందని అసాహసం వ్యక్తిత్వం చేశారు, ప్రతి గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేయాలని, ప్రతి సొసైటీకి మూగజీవాల మేత కోసం 10 ఎకరాల భూమిని కేటాయించాలని, ప్రమాదవశాత్తు చనిపోయిన గొల్ల కురుమలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12న ఇందిరా పార్క్ ముందు జరిగే ధర్నాకు గొల్లకురుమలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా నాయకులు చీమల బిక్షపతి, ఆదొండ బిక్షపతి,జంగా మల్లికార్జున, సకినాల వెంకన్న, కత్తుల శ్రీశైలం, మంతుర్తి శ్రీశైలం, మట్ట సతీష్, మధు గాని భాష, జంగ వీరమల్లు, ముక్కెర సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## కవి రచయిత పున్నం చందర్ రాసిన త్రిపద చూర్ణం పుస్తకం ఆవిష్కరణ

**భీమదేవరపల్లి, డిసెంబర్ 08(జనంసాక్షి)** భీమదేవటపల్లి మండలం మాణిక్యాపూర్ గ్రామ నివాసి కవి,రచయిత పున్నం చందర్. నాగమల్ల రాసిన త్రిపద చూర్ణం పుస్తకం ఆదివారం కరీంనగర్‌లో శ్రీ భవానీ సాహితీ కళా వేదిక ఆధ్వర్యం డాక్ట ర్ వైరాగ్యం ప్రభాకర్ ,సినీ గేయ రచయిత మౌనశ్రీ.మల్లిక్,హాస్య బ్రహ్మ శ్రీ.శంకర్ నారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది.కరోనా కాలంలో పున్నం చందర్ పున్నం శతకం 108 పద్యాలతో పుస్తకం విడుదల చేయడం జరిగింది, పున్నం. చందర్ తెలుగు సాహిత్యం పట్ల ఇప్పటి వరకు 150 వచన కవితలు,వివిధ అంశాల గురించి రచనలు రాయడం జరిగింది, ఇందుకు గాను రాష్ట్రీయ ,జాతీయ స్థాయిలో పురస్కారాలు,అవార్డులు అందుకున్నారు.పున్నం చందర్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంను కాపాడాలి అని అన్నారు, ఈ సందర్భముగా గ్రామ ప్రజలు,చిన్ననాటి స్నేహితులు, బంధువులు పున్నంచందర్‌ను అభినందించారు.



# బిఆర్ఎస్ పార్టీ గ్రామ నూతన కమిటీ ఎంపిక

◆ అధ్యక్షురాలుగా నిమ్మల విజయ శ్రీనివాస్



**పెద్దవంగరడిసెంబర్08(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో మాజీ పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ గ్రామ పార్టీ అధ్యక్షురాలుగా నిమ్మల విజయ శ్రీనివాస్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంపాక నారాయణ, ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మాకు ఈ అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, శ్రీరామ్ సుధీర్, మాజీ డైరెక్టర్ అనపురం రవి ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక బిక్షపతి, గద్దల వెంకన్న,ధర్మారపు యాకయ్య,సతీష్ ,జలగం మల్లేష్,ఎదునూరి లక్ష్మయ్య, చిలుక వెంకటయ్య, చెరుకు వెంకన్న,చెరుకు ప్రవీణ్, సతీష్, గ్రామ యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### సర్వాపురం పద్మశాలి సంఘం భవనం

# ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట,డిసెంబర్8. (జనంసాక్షి):** నర్సంపేట పట్టణంలోని సర్వాపురంలో సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్న పద్మశాలి భవనాన్ని. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వపురం అధ్యక్షులు రవీందర్ .అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్వతహాగా నిధుల సేకరణతో భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆదర్శమని అన్నారు. పద్మశాలి సర్వపురానికి చుట్టూ పరహరి గోడ కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే అన్నారు. పద్మశాలీలంతా ఒక తాటిపై ఉండడం హర్షించదగ్గ విషయమని అన్నారు ఈ కార్యక్రమంలోవరంగల్ జిల్లా నర్సంపేట లోని సర్వపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు కూచన రవీందర్ , తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకటి రాజ్ కుమార్ , గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు , అస్సోసియేట్ అధ్యక్షులు దుస్స శివశంకర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర ఓంప్రకాష్ , ప్రధాన కార్యదర్శి (కార్యాలయం) గంజి శ్రీనివాస్ , చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ , వరంగల్ జిల్లా కన్వీనర్ బాల్నే శరత్ బాబు , పెండం రామానంద్ టీపీసీసీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శులు పెండం శివానంద్, వలపదాసు శ్యాంసుందర్ , గుడిమల్ల కృష్ణ రావు, జిల్లా నాయకులు, మహిళా కార్యవర్గం వందలాదిమంది పద్మశాలీయులు పాల్గొన్నారు.

# నూతన ఏసీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**పరకాల,(జనంసాక్షి):** పరకాల డివిజన్‌కు బదిలీపై వచ్చిన నూతన ఏసిపి చిర్ర సతీష్ బాబు ను ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపీ, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పర్నెం తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొజ్జం రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు బొల్లె బిక్షపతి, పులిగిల్ల మాజీ సర్పంచ్ సదానందం, చిగురుమామిడి రవికుమార్ ,పెండ్యాల విక్రమ్ రెడ్డి పేపర్ పాల్గొన్నారు.

# సత్తిరెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి,డిసెంబర్ 8:(జనంసాక్షి):** రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బొమ్మనేని గౌతమ్ రెడ్డి తాత బొమ్మనేని సత్తిరెడ్డి ఆనారోగ్యంతో మృతి చెందగా పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి,నివాళులర్పించిన కాంగ్రెస్ నాయ కులు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఐ రెడ్డి ఎల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర శ్రీధర్, ఉపాధ్యక్షులు చెడిపాక యాకయ్య, కార్యదర్శి కోలా యాకయ్య,ఉల్లేంగుల నర్సయ్య,తాళ్ల మైబు రెడ్డి,ఈదులకంటి మహిపాల్ రెడ్డి,పిడుగు అశోక్,సందీప్ బుచ్చిరెడ్డి,లేత కుల మాధవరెడ్డి, బచ్చలి యాకయ్య పాల్గొన్నారు.

# మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మీద బురద చల్లితే ప్రజలు నమ్మరు

◆ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బడితల రాజయ్య ◆ ఎస్సి సెల్ జిల్లా చైర్మన్ దండు రమేష్



**మల్హర్, డిసెంబర్ 08(జనంసాక్షి):** ప్రజా ప్రభుత్వాన్ని,ప్రజా నాయకులు దుద్దిళ్ల శ్రీధర్ బాబును విమర్శిస్తు.. కరపత్రాలు పట్టుకుని ఊరురు తిరుగుతున్నావు,420 హామీలు అంటున్నావు,నువ్వే పెద్ద 420 వి కదా పుట్ట మధు అని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు దండు రమేష్ అన్నారు.ఎన్నికల మ్యానిఫెస్టో చైర్మన్ గా ఉండి తెలంగాణ ప్రజలకు ఎం కావాలి అని తెలుసుకుని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా మ్యానిఫెస్టో రూపకల్పన చేసి ఆరు గ్యారంటీలను పొందు పర్చడం జరిగింది అని అన్నారు.గత పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దొరలు తెలంగాణ రాష్ట్రాన్ని ఏడూ లక్షల కోట్ల అప్పు చేసి అప్పుల రాష్ట్రంగా చేసిపెట్టిన కుడా, అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రాన్ని వడి వడిగా ఆ ఏడూ లక్షల కోట్లకు నెలకు 6,500 కోట్లు (ఆరు వేల అయిదు వందల కోట్ల రూపాయల వడ్డీ కడుతూ) అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అమలయ్యేది కనబడత లేదా. కల్లుండి చూడలేని కబోదివా అని విమర్శించారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సరిగ్గా ఏడాది లోపే చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కు రూ 571 కోట్ల నిధులు,మంథని నుంచి శివరం గోదావరి మీద బ్రిడ్జికి రూ.121 కోట్లు,కొయ్యూర్ నుంచి భాస్వపూర్ రోడ్డుకు రూ.20 కోట్లు,ధన్వాడ నుంచి గుమ్మల్లాపెల్లి రోడ్డు రూ.15 కోట్లు,కానపూర్ నుంచి ఎల్ మడుగు వరకు రోడ్డుకు రూ.7 కోట్లు,రామగిరి ఖిల అభివృద్ధికి రూ.5 కోట్లు అలానే వివిధ పనులకు సుమారు 1000 కోట్ల నిధులు ఏడాది లోపలనే తీసుకొచ్చిన ఘనత మా నాయకులు శ్రీధర్ బాబు కే సాధ్యమైనది అని అన్నారు.

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్‌పై పర్వతగిరి పోలీస్ స్టేషన్లో

# పిర్యాదు చేసినపర్వతగిరి మండల పద్మనాయక వెలమ సంఘం నాయకులు



**పర్వతగిరి, డిసెంబ 08 (జనంసాక్షి):** వరంగల్ జిల్లా పర్వతగిరి పోలీస్ స్టేషన్లో పర్వతగిరి మండల పద్మనాయక వెలమ సంఘం నాయకులు షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారు మీడియాలో మాట్లాడుతూ వెలమ కులస్తులరా ఖాబర్దార్ వెలమ కులస్తులపై భౌతిక దాడులకు పాల్పడుతమని, వెలను కులస్తుల పని పడుతమని, వీపు విమానం మోత మొగిస్తామని బహిరంగా వెలమ కులస్తులపై బెదిరింపులకు పాల్పడినారు. ఇతని బెదిరింపులపై వెలమ కుల సామజిక వర్గం మొత్తం మనోభావాలు దెబ్బ తిన్నాయి. ఒక బాధ్యతయుతమైన పదవిలో ఉండి సమాజంలో కులాల మధ్యల వివాదాలు రేపే విధంగా హింసాను ప్రేరేపించే విధంగా మాట్లాడిన షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారులపై విచారణ జరిపి చట్ట పరంగా తగిన చర్యలు తీసుకో వాలని పర్వతగిరి మండల పద్మనాయక వెలమ సంఘం నాయకులు ఎన్నమనేని అశోక రావు,దుగ్యాల వసంత్ రావు,ఎర్రబెల్లి కిషన్ రావు.తక్కలపెల్లి దేవేందర్ రావు.గుజ్జ రామారావు,కరిమిళ్ల దుర్గారావు,మశాడి రాజేశ్వర రావు,ఎన్నమనెని వెంకటేశ్వర. రావు, సురినేనివిజయ్,తక్కలపెళ్ళిఉ పేందర్,పూర్ణచందర రావు, లక్ష్మణ్ రావు యుగెందర్ రావు,సుధాకర్ రావు,పురుషతంరావు,పిర్యాదు చేశారు. తదితరులు పాల్గొన్నారు

# బీసీ బాలికల హాస్టల్ సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలి

◆ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్



**భూపాలపల్లి, డిసెంబర్ 8(జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో, డిగ్రీ కాలేజ్ పక్కనే ఉన్న బీసీ బాలికల హాస్టల్ , విద్యార్థులు తినే అన్నంలో పురుగులు వచ్చాయి , నీటి సమస్య ఉందని మాదిగ స్టూడెంట్ ఫెడరేష్ కీ సమాచారం రాగానే తక్షణమే స్పందించి హాస్టల్‌కు చేరుకొని జిల్లా అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని , హస్టాల్లో ఉన్న సమస్యలు వార్డెన్ దృష్టికి తీసుకుపోయరు వెంటనే వార్డెన్ స్పందించి .ఇకపై విద్యార్థులు తినే ఆహారంలో పురుగులు రాకుండా చుసుకుంటాము ముందు జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ,వాటర్ సదుపాయం కల్పించారు. హస్టల్ దగ్గరే అక్కడే ఉండి సమస్య పరిష్కరించినందుకు విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు, హాస్టల్ వార్డెన్ జిల్లా అధికారులు సానుకూలంగా స్పందించారు హాస్టల్ సమస్యలు పరిష్కరించినందుకు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశా. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా నాయకులు నవీన్ కుమార్, అజయ్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# తాడి చెట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి



**రాయపర్తి,డిసెంబర్ 8(జనంసాక్షి):** తాడి చెట్లు తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని గట్టికల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మేర్గు ప్రభాకర్ గౌడ్ అన్నారు.రాయపర్తి మండలం గట్టికల్లు గ్రామంలోని సుమారు 40 తాడి చెట్లను చిన్నల లక్ష్మీనారాయణ ఆయన పొలంలో ఉండగా ఎక్సైజ్ అధికారులకు,గౌడ సంఘానికి సమాచారం ఇవ్వకుండా తొలగించాడని ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గౌడ సంఘం సభ్యులు కోరారు.తాటి చెట్లపై ఆధారపడి గౌడ్స్ వారి జీవనాన్ని కోనసాగిస్తారని అలాంటి చెట్లను ఉన్నపలంగా తీసివేయడం వల్ల వారికి ఎంతో నష్టం వస్తుందని వాపోయారు.తాడి చెట్లను తొలగించిన వారిపై చర్యలు తీసుకొని ఇకపై ఎక్కడ ఇలాంటి సంఘట నలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నా రు.ఎక్సైజ్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి తాడి చెట్లను తొలగించిన చిన్నాల లక్ష్మీనారాయణ చట్టపరమైన చర్యలు తీసుకుం టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేర్గు ప్రభాకర్ గౌడ్,ఉపాధ్యక్షులు పెద్దగాని బిక్షపతి గౌడ్,చిర్ర యాక సాయిలు,మేర్గు వెంకటేష్,చిర్ర నాగరాజు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు,మేర్గు సంతోష్, కారుపోతుల రాములు,చిర్ర రమేష్,దొనగాని కిష్టయ్య,బొమ్మెర కృష్ణ, మేర్గు అనిల్,దొనగాన సతీష్,మేర్గు సత్యనారాయణ,ఉపేందర్,గండి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలి





**సిర్పూర్ టి, డిసెంబర్ 6 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని సిర్పూర్ టి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సందర్శించి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, రిజిస్టర్లు, నిత్యవసర సరుకులు నాణ్యత లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని సకాలంలో అందించాలని తెలిపారు. వంట చేసే సమయంలో నాణ్యత గల నిత్యవసర సరుకులను, తాజా కూరగాయలను వినియోగించాలని, కాలం చెల్లిన వాటిని వినియోగించినట్లయితే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ఛిద్రమౌతున్న పాలకుర్తి బతుకు చిత్రం

◆ బిజెపి ఛార్జ్ షీట్ ఆవిష్కరణ



**పెద్దవంగర, డిసెంబర్ 06(జనంసాక్షి):** కాంగ్రెస్ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సకుటుంబ సపరివార నిరంకుశ కులతత్వ పాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బిజెపి మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్ పెద్దవంగర మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పై బిజెపి విడుదల చేసిన ఛార్జ్ షీట్ కార్యక్రమంలో ముఖ్యఅతిధి గా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడిన ప్రతి అంశం వారి వ్యక్తిగత లాభాపేక్ష తప్పితే అభివృద్ధి పట్ల నిబద్ధత శూన్యం అన్నారు. ఇచ్చిన హామీలు చెన్నూర్ రిజర్వాయర్ నిర్మాణం, నూతన రేషన్ కార్డుల పెన్షన్ ల మంజూరి ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తాగునీరు సదుపాయం కల్పన వంటి భూటకపు హామీలతో పాటు పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలలోని అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తానని మోసం చేయడం జరిగింది.

నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతి గ్రామపంచాయతీ ఏటా 25 లక్షల కేటాయింపు, మినీ టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు వంటి అంశాలతో అధికారంలోకి వచ్చి నేటివరకు ఎలాంటి పనులకు ప్రతిపాదనలు పంపకపోవడం శోచనీయమని అన్నారు. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని అన్నారు ఛార్జ్ షీట్ -1 తరువాత స్థానిక సమస్యలపై ఇదే ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి షోషల్ మీడియా కో కన్వీనర్ కట్టొజ్ భాస్కర్ నాయకులు కోట కుమార్ పనికరి యాకయ్య సుమన్ సాయికుమార్ అన్వేష్ పవన్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ బేస్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు

# నలుగురు ఉప్పరపల్లి హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

◆ విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్నను అభినందించిన హెచ్ఎం ఉపాధ్యాయులు



**చెన్నరావు పేట, డిసెంబర్ 06(జనంసాక్షి):** వరంగల్ ఓ సిటీలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్జిఎఫ్ఐ అండర్ 17 సాఫ్ట్ బాల్ బాల, బాలికల పోటీలలో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు కల్లెపు హరిప్రియ, బదావత్ ప్రశాంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వరంగల్ జిల్లా స్థాయి సీనియర్స్ బేస్ బాల్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థులు ఆర్. స్పందన, డి.అక్షిత అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు.రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 7,8,9 తేదీలలో ఆర్మూర్‌లో జరుగుతాయని,రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలు జగిత్యాల జిల్లాలో ఈ నెల 7,8,9 తేదీలలో జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు స్పందన,అక్షిత, హరిప్రియ, ప్రశాంత్ వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఉదయ్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్ధల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్ క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర లు అభినందించారు.

# దళిత రత్న అవార్డు గ్రహీత యాదగిరికి ఘన సన్మానం



**స్టేషన్ ఘన్పూర్,(జనంసాక్షి) :** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత, రాష్ట్ర దళిత నాయకులు కలకోలా యాదగిరిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ డాక్టర్ తాటికొండ రాజయ్యతో పాటు దళిత సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అంబేద్కర్ సంఘాలు, ఎమ్మార్పీ ఎస్ సంఘాలు దళిత రత్న అవార్డు గ్రహీతను ఘనంగా సన్మానించడం జరిగినది. డాక్టర్ బాబా సాహెబ్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర దళిత నాయకుడు కలకల యాదగిరి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ భారత రాజ్యాంగం ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మేధావి బాబా సాబ్ అంబేద్కర్ అని కొనియాడారు. జన్మించిన రోజే జ్ఞానం వచ్చిన రోజు అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు బహుజనులకు రాజ్యాధి కారం కొరకు అహర్నిశలు కష్టపడి హక్కుల కొరకు, బహుజనుల కొరకు, రాజ్యాధికారం కావాలనే ఆంక్షతో వారు ఎనలేని కృషి చేసినారని కొని ఆడినారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించాలి



**బోథ్ డిసెంబర్06(జనంసాక్షి):** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి అని బోథ్ మండల విద్యాధికారి పోశెట్టి అన్నారు.శుక్రవారం మండలంలోని దన్నూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులతో పాటు పరిసరాలను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.విద్యపై మంచి ఫలితాలు సాధించేలా ఇప్పటినుంచే చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు.ఆయన వెంట పాఠశాల ప్రధాన ఉపాద్యాయులు రావుల శంకర్,ఉపాద్యాయులు సవిత,స్వప్న, సారిక,ప్రశాంత్ పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావికి ఘన నివాళులు

# అర్పించి ప్రజా పాలకునికి పాలభిషేకం

◆ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి



**బచ్చన్నపేట డిసెంబర్ 6 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు విశ్వ జ్ఞాని .ప్రపంచ మేధావి. భారతరత్న. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అయిన సందర్భంగా ప్రజలందని సుభిక్షంగా కాపాడుతున్న ముఖ్యమంత్రి ఇనుముల రేవంత్ రెడ్డకి పాలాభిషేకం చేశామని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచానికే భారత రాజ్యాంగం దిక్సూచి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని సంవత్సర కాలంలో అందరూ ప్రజా పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రిని దీవిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. గ్రామ శాఖ అధ్యక్షులు.యూత్ కాంగ్రెస్ నాయకులు. మహిళలు. అధిక సంఖ్యలో కార్యకర్తలు. అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**కాటారం, డిసెంబర్ 6 (జనంసాక్షి):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు లక్షలాది జీవితాల్లో అర్థవంతమైన మార్పును తీసుకొచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపారని, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి దేశ ప్రజలు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్, మాజీ ఎంపీటీసీలు మహేష్ రవీందర్రావు, జాడి మహేశ్వరి, కొట్టే ప్రభాకర్, చీమల రాజు, కామిడీ వెంకటరెడ్డి, సింగిరెడ్డి మధుకర్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అయిత శకుంతల, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడిఎఫ్ జిల్లా కన్వీనర్ గా జన్ను అజయ్



**నల్లబెల్లి, డిసెంబర్ 06 (జనంసాక్షి):** తెలంగాణ దళిత ఫెడరేషన్ వరంగల్ జిల్లా కన్వీనర్‌గా నారక్కపేట గ్రామానికి చెందిన జన్ను అజయ్ ని నియమించినట్లు తెలంగాణ దళిత ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ కుక్కమూడు అశోక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ తెలంగాణ దళిత ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దబ్బేట శ్రీనివాస్ ఆదేశాల మేరకు నియమించి నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అయ్యప్ప పడిపూజ



**పరకాల, డిసెంబర్ 8 (జనంసాక్షి):** పరకాలలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ సన్నిధిలో ఆదివారం రోజున అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. మాణిక్యం బాబూ రావు గురుస్వామి అర్చకత్వంలో ఆలయంలో కుటీరం స్వాములు పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మానసా దేవి ఉపాసకులు లక్ష్మీనారాయణ గురూజీ, అయ్యప్ప గురు స్వాములు ఎల్లంకి రవీందర్ సూదం రఘువీర్, చంద్రమోహన్ ,రంజిత్, సాయికుమార్ ,జగదీశ్వర్, సాంబ శివుడు, రాజు ,వివేక్, శ్రీనివాస్ ,ఎర్ర రామన్న ,శ్రీరామ రవీందర్ ,భరద్వాజ్, జయశంకర్ ,సూర్యదేవర భరత్, వంశీ,ఆలయ కమిటీ అధ్యక్ష ,కార్యదర్శులు, కోశాధికారులు ,స్థానిక వైశ్య సంఘ ప్రముఖులు, ఆర్యవైశ్య యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, డిసెంబర్ 8 (జనంసాక్షి):** పరకాల పట్టణంలో నిర్మించబోతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని ఆదివారం రోజున స్థానిక డిఇ,ఏ ఈ లతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. క్రీడాకారులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,నడికుడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ వీర్ల చిన్ని, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, మార్క ఉమా రఘుపతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్, మీడియా ఇంచార్జి ధార్న వేణు,వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు,చందుపట్ల రాఘవ రెడ్డి,బొచ్చు బాబు,బొచ్చు భాస్కర్, బాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## భట్టి సమక్షంలో కాంగ్రెస్ పార్టిలోలో చేరిన కత్తుల రామచందర్ యాదవ్



**పాలకుర్తి డిసెంబర్ 08 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ఓయూ జేఏసీ వైస్ ప్రెసిడెంట్ కత్తుల రామచందర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ మేరకు ఆయన ఓ ప్రక టనలో తెలిపారు, బీసీల పట్ల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిబద్ధత, అంకిత భావం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి, సహకారంతో పాలకుర్తి ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు, కాగా,కత్తుల రామచందర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉంటూ, ఉస్మానియా విశ్వవి ద్యాలయం వైస్ చైర్మన్గా క్రియాశీలకంగా ఉండి,రాష్ట్ర ఏర్పాటు అనంతరం తెలంగాణ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షు నిగా, తెలంగాణ జాగృతి జిల్లా నాయకు డిగా, ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు, ప్రస్తుతం యాధవ సంఘం విద్యావంతుల వేదిక జిల్లా నాయ కుడిగా పని చేస్తూ, తనదైన శైలిలో పాలకుర్తి ప్రజలకు, యువతకు వివిధ రూపాలలో తోడ్పా టును అందిస్తున్నారు.

## సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి

◆ ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం



**పాలకుర్తి, డిసెంబర్ 08 (జనంసాక్షి):** సంక్షేమ పథకాల్లో ప్రభుత్వం వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు శివరాత్రి వెంకటేష్ ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. వికలాంగులకు 6000 పెన్షన్ను వెంటనే అందజేయాలని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. వికలాంగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామి, బొంకూరి ఉప్పలయ్య, వనం సోమేశ్వర్, బీరెల్లి నర్సయ్య, చెన్నూరు యాకయ్య, గాదరి శోభ, శివరాత్రి స్వర్ణ, చిట్యాల సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మిక వర్గానికి కనీస వేతనాలు చెల్లించాలి

◆ AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు



**మంచిర్యాల ప్రతినిధి, (జనంసాక్షి):** అసంఘటితరంగా కార్మిక వర్గానికి కనీస వేతనాలు చెల్లించాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో మిట్టపల్లి పౌల్, ముస్కే సమ్మయ్య అధ్యక్షతన ఏఐటీయూసీ జిల్లా సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా AITUC జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు,CPI జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ. జనవరి 5న మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ AITUC జిల్లా క్లాసులు జరుగుతాయని దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న పరిస్థితుల పైన క్లాసులు జరుగుతాయని తెలిపారు. అసంఘటిత కార్మిక వర్గానికి కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అలాగే జిల్లా కార్మిక శాఖ అధికారి DCLని మంచిర్యాలలో వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధాగం మల్లేష్,SK బాజీ సైదా,సలేంద్ర సత్యనారాయణ,సుదర్శన్,నగేష్,దొడ్డిపట్ల రవీందర్, గట్టు సర్వేశం, ప్రభాకర్, రాయమల్లు, మధు, నర్సింగరావు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీమంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి, డిసెంబర్ 08 (జనంసాక్షి):** మండలంలోని నారబోయిన గూడెం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు చిక్కుడు సుధాకర్- సునీత దంపతుల కుమార్తె చిక్కుడు నిఖిత, నూతన వస్త్ర, పల పుష్పాలంకరణ మహోత్సవం, కుమారుడు చిక్కుడు శివ కిరణ్ ధోతి మహోత్సవ కార్యక్రమం ఆదివారం మండలంలోని బృందావన్ గార్డెన్లో జరగగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు, ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరినవీన్, మండల నాయకులు పాము శ్రీనివాస్, రామ్ రెడ్డి, సమ్మిరెడ్డి, కడుదుల కర్ణాకర్ రెడ్డి, వీరమనేని తిమ్మారావు, చింటూ, మహేందర్ నాయక్, సురేష్ నాయక్, వెంకట్ నాయక్, బెల్లీ యుగంధర్, చిలువేరు సంపత్, పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు

## ఎంపికైన గురుకుల విద్యార్థిని



**పర్వతగిరి,డిసెంబర్ 8,(జనంసాక్షి):** మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలకు చెందిన ఎం.అమూల్య జిల్లా స్థాయిలో గెలుపొంది,రాష్ట్రస్థాయి మహిళ కబడ్డీ పోటీలకు ఎన్నికైనట్లు ప్రిన్సిపల్ పి. అపర్ణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థిని అమూల్యను,పిడి స్రవంతి,పిఈటి మమతలను ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం అభినందించారు.

## చెరుపల్లిలో గ్రామస్థాయి సీఎం కప్ క్రీడలు



**మంగపేట, డిసెంబర్ 08(జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడోత్సవాల్లో భాగంగా మండలంలోని చెరుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనీ ప్రాథమిక పాఠశాల ఆవర ణంలో గ్రామ యువతకు సీఎం కప్ క్రీడలను నిర్వహించగా గ్రామంలోని సుమారు 4 జట్లు పాల్గొనగా వారికి వాలీబాల్ క్రీడను నిర్వహించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి స్వప్న తెలి పారు. ఆదివారం గ్రామ స్థాయిలో జరిగిన ఈ క్రీడలకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ లు హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఈ క్రీడల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందివారికి మండల స్థాయిలో క్రీడలు ఉంటాయని గ్రామపంచాయతీ కార్య దర్శి స్వప్న తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది లక్ష్మణా చారి, రాజు, పాపయ్యలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన యూత్ నాయకులు



**పరకాల, డిసెంబర్ 8 (జనంసాక్షి):** పరకాల మున్సిపల్ పరిధి రెండవ వార్డులోని బొచ్చు శంకర్ల కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన యూత్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో ప్రజలకు ఏ సమస్య వచ్చిన యూత్ సభ్యులుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బొచ్చు అనిల్, రాజశేఖర్, రాజు , చిరంజీవి, కిషోర్, అనిల్, కళ్యాణ్, పెరక చరణ్, ఒంటేరు కళ్యాణ్,శశి కుమార్, అభిలాష్,ఈశ్వర్,శ్రీను,నితిన్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి, డిసెంబర్ 08 (జనంసాక్షి):** మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన మద్దికుంట్ల వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో ఆదివారం మాజీ మత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ గూడ దామోదర్, నాయకులు మల్యాల పరుశురాములు, గిలకత్తుల కొమురయ్య, శ్రీకాంత్, తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం నుంచి మరిన్ని నిధులు తెచ్చిటూరిజం హబ్గా తీర్చిదిద్దుతా

◆ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



గణపురం,(జనంసాక్షి):భూపాలపల్లి నియోజకవర్గంలో చాలా పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. వాటి అభివృద్ధికి ఇప్పటికే పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాం ముఖ్యంగా కోటగుళ్ళు, గణప సముద్రం సరస్సు పాండవుల గుట్టలు ,మైలారం సున్నపు గుహలు, నాపాక దేవాలయంతో పాటు కోటంచ దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం ప్రస్తుతం కేంద్ర మంజూరైన నిధులే కాకుండా మరిన్ని నిధులు తెచ్చి ఈ ప్రాం తాన్ని టూరిజం హబ్గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్పని కలుపుకొని గణపురం మండలం కోట గుళ్ళు, గణపసము ద్రాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు.